




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం 21 జనవరి 2026

పేజీలు 8


## విజయ డెయిరీ వేదికగా

# మాటల తూటాలు

- సోషల్ మీడియాలో మాటకు మాట..
- టీడీపీ వ్యాఖ్యల పై ఛైర్మెన్ జగన్ ఘాటైన సమాధానం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** విజయ పాల డెయిరీలో ఖాళీ అయిన డైరెక్టర్ల ఎన్నికల వేడి మొదలైంది. డెయిరీ వేదికగా అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సోషల్ మీడియా సాక్షిగా మాటలకు మాట విడుదలవుతున్నాయి. సోషల్ మీడియాలో టీడీపీ వ్యాఖ్యలపై డెయిరీ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి ఘాటైన సమాధానం ఇచ్చారు. ముందుగా టీడీపీ సోషల్ మీడియాలో ఈ నెల 23న నంద్యాల విజయ పాల డెయిరీ డైరెక్టర్ల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియను చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారని ఆరోపిస్తూ ఒక ప్రకటన విడుదలైంది. అందులో 23న టీడీపీకి చెందిన వారు ఎవరైనా నామినేషన్ వేయడానికి వస్తే వారి నామినేషన్ తిరస్కరించేలా పథకం వేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం డెయిరీలో కూర్చొని వైసీపీ వారి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నట్లు మిగతా 2లో



విజయ డెయిరీ


పాల ఉత్పత్తుల కర్మగారం

- కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలే దర్శనం..!
- మధ్యాహ్నం దాటితే ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపించని సిబ్బంది
- ఎఫ్ఆర్ఎస్,బయోమెట్రిక్ ఉన్నా ఆగని కాలక్షేపం
- అవస్థల్లో ప్రజలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల పనితీరు, సమయపాలన తీరు తెన్నులు మధ్యాహ్నం తర్వాత పూర్తిగా గాడి తప్పుతున్నాయి. ఉదయం విధులకు హాజరయ్యే సమయంలో ఉన్న శ్రద్ధ, మధ్యాహ్నం భోజన విరామం తర్వాత ఏమాత్రం కనిపించడం లేదు. మిగతా 2లో

## లంచ్ విరామం

# అన్‌లిమిటెడ్..!!



కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం

## శ్రీశైలం దేవస్థానానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్

- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్
- సబ్ స్టేషన్ నిర్మాణం,భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై మంత్రి చర్చ
- ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- రథం తిరిగేందుకు వీలుగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- శ్రీశైలం,దోర్నాలలో మంత్రి గొట్టిపాటి పర్యటన

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని శ్రీశైలం దేవస్థానానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం,దోర్నాల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలయ అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారుల 9తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై శ్రీశైలం దేవస్థానానికి సంబంధించిన మిగతా 2లో

## వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన మూడవ తరగతి విద్యార్థిని


విద్యార్థినీని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

-28 సెకన్లలో 100 పదాలు ఉచ్ఛరించిన నాగసారిక

-విద్యార్థినిని అభినందించిన కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన మూడవ తరగతి విద్యార్థిని కె.నాగసారిక తండ్రి కె. సుబ్బారాయుడు వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మిగతా 2లో

## నకిలీ వైద్యుల పై

# వైద్య ఆరోగ్యశాఖ ఫోకస్


డిఎం అండ్ హెచ్‌ఓ డా. వెంకట రమణ

- జిల్లా వ్యాప్తంగా తనిఖీలకు నాలుగు బృందాలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకట రమణ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లాలో నకిలీ వైద్యులపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకట రమణ అన్నారు. తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మిగతా 2లో

## అతి పెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లాకు రావడం

# గొప్ప గౌరవం

- భారతదేశంలోనే అతి పెద్ద మెగావాట్ల సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ ప్రాజెక్టు నంద్యాల జిల్లాలో ఏర్పాటు
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

2లో


భారీ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్ట్‌పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

## మద్దికెర,చిప్పగిరి మండలాల్లో

# రూ.2.50కోట్లతో అభివృద్ధి పనులు

- నీతి అయోగ్ నిధులతో అంగన్‌వాడీలు,ఆరోగ్య కేంద్రాల నిర్మాణం
- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వెల్లడి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నీతి అయోగ్ ద్వారా యాస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపికై అవార్డు సాధించిన మద్దికెర మండలంలో రూ.కోటి అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఆమోదం లభించిందని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి తెలిపారు. మంగళవారం ఢిల్లీ నుండి నీతి అయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం మిగతా 2లో


నీతి అయోగ్ వీసీలో పాల్గొన్న కలెక్టర్ డా.ఏ సిరి

సూర్య
www.suryaa.com
బుధవారం | 21 జనవరి 2026

# లంచ్ విరామం అన్‌లిమిటెడ్..!!

(మొదటి పేజీ తరువాయి)

1గంటకు బోజనానికి వెళ్లే సిబ్బంది తిరిగి సాయత్రం 4గంటలు లేదా 4.30గంటలవుతున్నా తమ సీట్లలో దర్శనమివ్వడం లేదు. ముఖ్యంగా కలెక్టరేట్ సముదాయంలోని పలు విభాగాలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విస్తరించి కొన్ని కార్యాలయాలు, జల వనరుల శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు భవనాల శాఖ, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయాలు, వాటి అనుబంధ కార్యాలయాలలో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తుండటంతో, తమ పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలు గంటల తరబడి కార్యాలయాలు వరండాల్లో పడిగాపులు కాయాల్సి వస్తోంది. కలెక్టరేట్ కార్యాలయంలోని పలు విభాగాల్లో మధ్యాహ్నం తర్వాత కేవలం ఒకరో ఇద్దరో కింది స్థాయి సిబ్బంది మాత్రమే కనిపిస్తున్నారు. అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లు లేదా టెలీ కాన్ఫరెన్స్‌లలో ఉన్నారనే నెపంలో సెక్షన్లలోని సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ క్లరికల్ సిబ్బంది బయట కాలక్షేపం చేస్తున్నారు. ఎవరైనా అడిగితే ఇప్పుడే బయటకు వెళ్లారు, ఇప్పుడే భోజనానికి వెళ్లారు, 'ఫీల్డ్ విజిట్‌లో ఉన్నారు' రేపు రండి లేదా ఇంకోరోజు రండి అని సమాధానం చెప్పడం అక్కడ పరిపాటిగా మారింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో సైతం రైతులకు సలహాలు ఇచ్చే సిబ్బంది కరువయ్యారు. విద్యుత్ శాఖ కార్యాలయాల్లో బిల్లుల చెల్లింపులు లేదా ఇతర సాంకేతిక సమస్యల కోసం వచ్చే ప్రజలకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ఎఫ్‌ఆర్‌ఎస్ లేదా బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ వంటి ఆధునిక హాజరు విధానాలను ఉద్యోగులు చాలా తెలివిగా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఉదయం ఏఆర్‌ఎస్ ద్వారా లాగిన్ అయిన తర్వాత మధ్యాహ్నం గంటల తరబడి బయట తిరుగుతూ ఇళ్లలో రూములలో ఉంటూ మళ్లీ సాయంత్రం ఆఫీసు ముగిసే సమయానికి వచ్చి హాజరు నమోదు చేసుకుని వెళ్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఎవరూ ప్రశ్నించలేరనే ధీమాతో, ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. దీనివల్ల ఫైళ్ల కదలిక మందగించి, ప్రజల సమస్యలు పరిష్కారం కాక జాప్యం జరుగుతోంది. అధికారులు తక్షణమే స్పందించి మధ్యాహ్నం 2గంటల తర్వాత కార్యాలయాల్లో సిబ్బంది లభ్యతపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలం దేవస్థానానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై విస్తృతంగా చర్చించారు. అలాగే శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, అమ్మవార్ల రథం సులభంగా తిరిగేలా అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని స్పష్టం చేశారు. దోర్నాల వద్ద చెంచు గిరిజనులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులు చేసిన విజ్ఞప్తులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. గిరిజన తండాలకు ప్రస్తుతం అమలులో ఉన్న సోలార్ విద్యుత్ తరహాలోనే వ్యవసాయ అవసరాలకూ విద్యుత్ అందించే విధానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి, మౌలిక వసతులు, గిరిజన సంక్షేమానికి సంబంధించిన అన్ని పనులు మూడు నెలల లోపు పూర్తయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి స్పష్టంగా ఆదేశించారు. ఈ పర్యటనలోఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన మూడవ తరగతి విద్యార్థిని

(మొదటి పేజీ తరువాయి)

సాధించి పాఠశాలకు, జిలాకు గర్వకారణంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో కె. నాగసారిక విద్యార్థినిని ఘనంగా సత్కరించి అభినందించారు. కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలను అత్యంత వేగంగా ఉచ్చరించి ఈ ప్రతిష్టాత్మక రికార్డును సాధించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయం నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు.

## మద్దికెర, చిప్పగిరి మండలాల్లో రూ.2.50కోట్లతో అభివృద్ధి పనులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నీతి అయోగ్ ద్వారా యాస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపికై అవార్డు సాధించిన మద్దికెర మండలంలో రూ.కోటి అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఆమోదం లభించిందని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి తెలిపారు. మంగళవారం ఢిల్లీ నుండి నీతి అయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్దికెర మండలంలో అంగన్‌వాడి కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు, ఆర్‌ఓ ప్లాంట్స్, ఫిల్టర్ బెడ్స్, మినీ ట్యాంక్స్ తదితర పనులకు రూ.కోటితో ప్రతిపాదనలు పంపగా ఆమోదం లభించిందన్నారు. అలాగే చిప్పగిరి మండలంలో రూ.1.50కోట్లతో అభివృద్ధి పనుల నిర్వహణకు అనుమతులు వచ్చాయని వివరించారు. ఈ మండలాల్లో తక్షణమే పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెసి నూరుల్ ఖమర్, సిపిఓ భారతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజయ, డిఎంఅండ్‌హెచ్ఓ భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ పాల్గొన్నారు.

## పశువులకు ఇన్సూరెన్స్ ద్వారా లబ్ధి-ఏడి చంద్రశేఖర్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

పశువులకు ఇన్సూరె న్స్ చేయడం ద్వారా ప్రభుత్వ లబ్ది చేకూరు తుందని అందుకు పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాల ని ఏడి చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండల పరిధి లోని కొత్తకోట గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివా సులు, ఇంచార్జి వైద్యులు రిఛర్డ్, టీడీపినాయ కుడు హరి, వైద్య సహాయకులతోకలసిపశు వైద్యశిబిరంను ప్రారభించారు. అనంతరం ఏడి చంద్రశేఖర్ మాట్లాడుతూ పశు వైద్య శిబిరం ద్వారా పశువులకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని, అదేవిధంగా గర్భకోశ వ్యాధి చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సహాయకులు ధనుం జయ ఆచారి మరియు రామకృష్ణ, గౌస్, మహేంద్ర మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీ వేదికగా మాటల తూటాలు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలా ముందే నామినేషన్లు పూర్తి చేసుకునేటప్పుడు నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేశారని నామినేషన్ ప్రక్రియ ఎందుకంటూ ప్రశ్నిస్తూ ఎన్నికలు ఎందుకు జరపాలని పేర్కొన్నారు. డెయిరీలో కూర్చొని చైర్మెన్ నామినేషన్ ప్రక్రియ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి డెయిరీలో కూర్చున్న విషయం బయటకు రాకుండా నామినేషన్ల ప్రక్రియను సిద్ధం చేసుకుంటున్నట్లు అందులో స్పష్టం చేశారు. దీనిపై డెయిరీ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి తనను కలసిన పాత్రికేయులతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా ప్రచారం పై చురకలు అంటించారు. విజయ పాల డెయిరీకి తాను చైర్మెన్‌నని టీడీపీ సోషల్ మీడియా మరచి పోతే ఎలా అని ప్రశ్నించారు.



చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి

విధి నిర్వహణలో భాగంగా డెయిరీకి వస్తే టీడీపీ సోషల్ మీడియాకు అంత ఉలుకు పాటు ఎందుకన్నారు. ఈ నెల 23న నామినేషన్ల ప్రక్రియ అంతా సవ్యంగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతలోనే టీడీపీలోని ఒక వర్గం సోషల్ మీడియాకు తొందర ఎందుకని చురకలు వేశారు. జిల్లా అధికారులపై జిల్లా పాలనపై డెయిరీ సమితికి పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే పాల డెయిరీ సొసైటి అధ్యక్షులు ఎప్పుడైనా డెయిరీకి రావచ్చునన్నారు. డెయిరీ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిందని, ఇందులో వైసీపీ, టీడీపీ అంటూ ఉండదన్న విషయాన్ని గ్రహించాలని కోరారు. సోషల్ మీడియాను మంచి పనులకు ఉపయోగించాలని, అలా కాకుండా ఒక వ్యవస్థను, ఒకరిని టార్గెట్ చేస్తూ ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేసే వారికి వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానన్నారు. డెయిరీ నియమ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరికి డెయిరీ ఎన్నికల్లో పోటీ చేసే వీలు ఉంటుందన్నారు. అర్హత లేని వారు నామినేషన్ దాఖలు చేయడానికి వీలు ఉండదని, ఒకవేళ వేసినా నామినేషన్ చెల్లుబాటు కాకపోవచ్చునని ఒక ప్రశ్నకు ఆయన సమాధానం వచ్చారు. డెయిరీ ఎన్నికల అధికారికి విచక్షణ అధికారాలు ఉంటాయని ఒక వర్గం టీడీపీ సోషల్ మీడియా గుర్తించాలని కోరారు. నామినేషన్‌ల రోజే అర్హత కలిగిన పోటీ దారులు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. డెయిరీలో కూర్చొనినామినేషన్ దాఖలు చేయాల్సిన అవసరం నాకు లేదన్నారు. జిల్లా యంత్రాంగంతోపాటు జిల్లా పోలీసు శాఖపై సంపూర్ణమైన నమ్మకంతోనే ఎన్నికల అధికారులు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి ఉంటారని చెప్పుకొచ్చారు. డెయిరీ చైర్మెన్‌గా నేను ఎప్పుడైనా రావచ్చు, తిరిగి వెళ్ళవచ్చునన్నారు. డెయిరీలో కూర్చొని నేను వచ్చినట్లు ఎవరికి తెలియకుండా ఎలా ఉంటుందో ఆలోచించాలని కోరారు. అవసరమయితే డెయిరీ అభివృద్ధిలో వారి వంతుగా సహాయ సహకారాలు అందిస్తే స్వాగతిస్తామన్నారు. ఇంతకన్నా ఎక్కువ మాట్లాడాల్సిన అవసరం తనకు లేని స్పష్టం చేశారు.

# నకిలీ వైద్యులపై వైద్య ఆరోగ్య శాఖ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. నకిలీ వైద్యులతో పాటు అనుమతులు లేని క్లినిక్‌లు, అర్హతలేని ఆర్‌ఎంపి వైద్యశాలలను తనిఖీలు నిర్వహించేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో నకిలీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి ఆదేశాల మేరకు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. అర్హత లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ స్పష్టమైన సంకేతాలను జారీ చేశారన్నారు. సరైన వైద్య విద్య అభ్యశించకుండా కనీస పరిజ్ఞానం లేకుండా వైద్యం అందిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానంగా ఆర్‌ఎంపిలు తమ పరిధి దాటి చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. వీటి వల్ల అనేక అనార్థాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చాయన్నారు. ప్రత్యేక బృందాలు జిల్లా వ్యాప్తంగా వైద్యశాలలు, క్లినిక్‌లు, ఆర్‌ఎంపి వైద్యశాలలపై తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. నివేదిక వచ్చిన తర్వాత ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేయనున్నట్లు వెల్లడించారు. నకిలీ వైద్యులపై సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉండటంతోపాటు వారి రక్షణా బాధ్యతలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటుందని ఒక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.

## అతిపెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లాకు రావడం గొప్ప గౌరవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే దిశగా దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న భారీ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్ట్‌పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కంపెనీ డైరెక్టర్ శివకుమార్, డిప్యూటీ మేనేజర్లు శుభమ్ మిశ్రా, రోహిత్ చౌహాస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో 38.4ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్ట్ ద్వారా 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్ట్ స్థాపనకు భారత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లాకు రావడం గొప్ప గౌరవమని ఇది రాష్ట్రానికి కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకుని వస్తుందని అన్నారు. డిసెంబర్ నాటికి ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ చాలా తక్కువ సమయంలో భూ కేటాయింపు పూర్తిచేసి ప్రాజెక్టుకు అనుకూల వాతావరణం కల్పించిన జిల్లా కలెక్టర్ రాజకుమారిని అభినందించారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు సకాలంలో మంజూరు కావడంతో జిల్లా కలెక్టర్ సమర్థ నాయకత్వం కీలకపాత్ర పోషించిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేయడంలో నంద్యాల జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. వేసవి కాలంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో దేశంలోని ప్రధాన నగరాలకు విద్యుత్ కోతలు లేకుండా తక్షణమే 1200మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడమేనని ఆయన వివరించారు. ఈసమావేశంలో డీఆర్వో రామునాయక్, ఆర్డీవో విశ్వనాథ్, డోన్/బనగానపల్లె ఇన్‌చార్జి ఆర్డీవో నరసింహులు, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్‌బాషా, నెడ్‌కాప్ అధికారి వీరేంద్రతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయా లని, చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల జరిగిన నష్టాలు ఆరోగ్య సమస్యలపై తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంబి చర్చి వద్ద ఆర్.సి.యం చర్చి పాస్టర్ల ఆధ్వ ర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ముందుగా ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలతోనే యుక్త వయసులో ప్రసవ సమయంలోనే మరణిస్తున్నారని తెలిపారు. ఇలాంటి మరణాలు అడ్డుకట్ట వేయాలంటే బాల్య వివాహాలు నిర్మూలించడమే మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ నెల 23న సర్వసభ్య సమావేశం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్ తెలిపారు.మండల పరిధిలోని ఎంపిటిసి సభ్యులు జడ్పిటీసీ మరియు కో..ఆప్షన్ సభ్యులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.అలాగే సమావేశానికి హాజరై య్యే ప్రభుత్వ విభాగాల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ముందుగానే అంద జేయాలని ఆయన కోరారు.గైర్హాజరు అయ్యే అధికారుల పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాదికారులకు సిఫారసు చేస్తామని ఆయన అన్నారు.

## మండలంలో తూతూ మంత్రంగా సాగుతున్న పశువైద్య శిబిరాలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** పశువుల యజమానులకు ముందస్తు సమాచారం అందించకపోవడంతో గోనెగండ్ల లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పశువైద్య శిభిరాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయని రైతులు, పశువుల యజమానులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం గ్రామాలలో ఈనెల 20వ తేది నుంచి 31వ తేది వరకు పశు వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.



పశువులకు నట్టనివారణ మందులు వేస్తున్న వైద్యులు

ఈశిభిరాలలో పశువులకు పిడుదల నివారణ, గర్భకోశవ్యాధి చికిత్స, లంపీస్కన్ తో పాటు అన్ని రకాల రోగాలకు చికిత్స అందించాల్సి ఉంది. అయితే పశువైద్యాధికారులు రైతులకు ముందుస్తు అవగాహన కల్పించకుండా కేవలం తూతూ మంత్రంగా ముగిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. మంగళవారం గాజులదిన్నె గ్రామంలో పశువైద్య శిభిరాలను ఏర్పాటు చేశారు. అయితే రైతులందరికి తెలియక పోవడంతో కొంత మంది రైతులు మాత్రమే శిభిరానికి హజరైనట్లు తెలుస్తుంది. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పశువుల యజమానులకు, రైతులకు సమాచారం అందేవిదంగ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆళ్లగడ్డలో ఘనంగా త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి జయంతి వేడుకలు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని నాలుగు రోడ్ల సర్కిల్‌నందు త్యాగరాజస్వామిచిత్రపటానికి నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు గురు స్వామి ఆధ్వర్యంలో సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు పెద్ద బాల నరసింహులు బృందం మరియు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు నాగేశ్వరరావు,చంద్ర మధు, సుబ్బరాయుడు, ఆదినారాయణ పాల్గొన్నారు.

## అధునాతన అధిక సామర్థ్య పవర్ ట్రేయిన్‌లు ప్రత్యేకత

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** లాభదాయకత.. పురోగతికి సరి కొత్త ప్రమాణాలు అజురా సిరీస్ పరిచయం – ఐఎల్‌ఎంసివి విభాగ రూపకల్పన చేయబడిన ఎక్సలెన్స్ అని టాటా మోటార్స్ లిమిటెడ్ ఎండి, సీఈవో గిరీష్ వాఘ్ తెలిపారు. కొత్త ట్రక్కులను ప్రారంభిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూమన దేశం ట్రక్కింగ్ రంగంలో వేగంగా పరివర్తన చెందుతుందన్నారు. సమర్థవంతమైనలాజిస్టిక్స్ కోసం పెరుగుతున్న డిమాండ్ కారణమన్నారు. రెండు అధునాతన అధిక – సామర్థ్య పవర్ ట్రేయిన్‌లు,తమ ప్రత్యేకత అన్నారు. ఇది ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ప్రమాణానికి పెంచిన ఏకైక తయారీదారుగా నిలిచిందన్నారు.

# విద్యార్థి మృతితో నలుగురిపై వేటు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇటీవల ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ సంఘటనపై విచారణ చేసిన అధికారులు నలుగురిపై వేటు వేశారు. హెచ్‌ఎంతో పాటు అసిస్టెంట్ వార్డెన్ , ఉపాధ్యాయురాలుపై సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాజకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సిఆర్టిని విధుల నుంచి తొలగించారు.

## ఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఎన్జీవోస్ సంఘం టేబుల్ క్యాలెండరును ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని ఏపీ ఎన్జీవో సంఘం నాయకుల సత్యనారాయణ, రాముడు లా ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి క్యాలెండర్ తో పాటు డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్జీవో నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఉద్యోగుల ఇళ్లలో కొత్త కాంతిని తీసుకొచ్చింది భోగి పండుగ నాడు ఉదయానికే తెల్లాసరికల్లా లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల, పింఛను దారుల ఖాతాల్లో లక్షల సొమ్ములు జమ చేశారన్నారు.6 సంవత్సరాల తర్వాత 60 నెలల బకాయిలను చెల్లించడం జరిగిందని తెలిపారు .లక్షల మంది ఉద్యోగుల ఇళ్లలో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటూ ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు రాజశేఖర్ , నంద్యాల జిల్లా సహా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రవి, బాబు,సుభాషిణి జాయింట్ సెక్రెటరీ ప్రత్యూష ఉమెన్స్ సెక్రెటరీ వెంకట్ లత , వరలక్ష్మి జాయింట్ సెక్రెటరీ చెంచన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తలకు న్యాయం చేస్తాం..

- గ్రామాల్లో సంస్థాగత కమిటీలు ఏర్పాటు చేయాలి
- పనిచేసే వారికి గుర్తింపు
- నియోజకవర్గంలో బాలనాగిరెడ్డి 2.0 అమలు చేస్తాం...
- ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కష్టపడి పనిచేసే కార్యకర్తలకు న్యాయం చేస్తామని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వైసీపీ పార్టీ సంస్థాగత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగాఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 2.0 వైసీపీ అధికారంలోకి వస్తే అమలు చేసిన చేయక పోయినా నా నియోజకవర్గంలో మాత్రం తప్పక అమలు చేస్తానని వ్యాఖ్యనించారు. ప్రస్తుతం ఉన్న మండల స్థాయి అధికారులు తమ తీరును మార్చుకోవాలన్నారు.అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోబడి కేసులు నమోదు చేస్తున్న అధికారులను మరచిపోమన్నారు. నా కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తే వారికి అండగా నేనే వస్తానన్నారు. నా కార్యకర్తలు, నాయకులు నా కుటుంబంతో సమానమన్నారు. నాపై ఉన్న నమ్మకంతో వరుసగా నలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. నా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. నియోజకవర్గంలో ఉన్న న్యూట్రల్ ఓటర్‌లను గుర్తించాన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో మా నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఈ సమావేశంకి వచ్చారంటే మా కుటుంబం మీద ఉన్న అభిమానమే రాబోయే రోజుల్లో మీ అందరి మంచి గుర్తింపు లభిస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి మండల కన్వీనర్ భీమిరెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, మురళీరెడ్డి, బూదురు మల్లికార్జునరెడ్డి, రోగప్ప, బెట్టనగౌడ్, మధుసూదన్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, సర్పంచ్ భీమయ్య, జక్కయ్య, బొజ్జప్ప, చిట్టిబాబు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, జెడ్పిటీసీలు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## నూనె గింజల పంటల సాగుతో అధిక లాభాలు - జిల్లా ఏరువాక కేంద్రం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నూనె గింజ పంటల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని ఏరువాక కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ సుజాత, శాస్త్ర వేత్త సతీష్ కుమార్ లు తెలియజేసారు. మండలం లోని మల్లెవేముల గ్రామంలోని రైతులకు నూనె గింజల సాగుపై మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో నూనె గింజలకు మంచి డిమాండ్ ఉందన్నారు. నూనె




గింజల పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ప్రస్తుతపరిస్థితుల్లో నూనె గింజల పంటలు చాలా తక్కువగా సాగులో ఉన్నాయని అందుకు ప్రోత్సాహకంగా ఏరువాక కేంద్రం ద్వారా రైతులలో అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించే విధంగా అవగాహన కల్పించామన్నారు. అనంతరం నూనె గింజల సాగు ప్రోత్సాహం కొరకు నువ్వుల పంటలో దిగబడి పెంచాలని లక్ష్యంతో అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం నుండి నూతన నల్ల నువ్వుల రకం వైఎల్‌ఎం – 66 రకంను ఎస్సీ సబ్‌ప్లాన్‌క్రింద 6 గురు రైతులకు అందజేసారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

# బస్సు..బొలేరో వాహనం ఢీ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో మంగళవారం బస్సు.. బొలెరో వాహనాలు ఢీ కొన్నాయి.ఈ ఘటనలో బొలెరో వాహనం డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ హిస్పిటల్ పంపించామని ఎసై వేణుగోపాలరాజు తెలిపారు.ఎసై వేణుగోపాల రాజు సమాచారం మేరకు కర్నూల్ –2డిపోకు చెందిన ఏపీ21జెడ్0556 గలఆర్టీసీ బస్సు పోలకల్ గ్రామానికి చెందిన పరశురాముడు(20)ఏపి39టిపి నంబర్ గల బొలెరో వాహనంతో గోనెగండ్ల వెళ్తుండగా బెళగల్ గురుకుల రిక్వెస్ట్ బస్టాప్ మలుపు దగ్గర ఎదురెదురుగా ఢీ కొన్నాయని,ఈ ఘటనలో బొలెరో వాహనంలో డ్రైవర్ ఒక్కరే ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పిందని బస్సు లోని ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని రెండు వాహనాలు ముందు



భాగం పక్షికంగా దెబ్బతినయని,ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని ఎసై వేణుగోపాల రాజు పేర్కొన్నారు.

## ఏడు గ్రామాలకు శుద్ధి చేయని తాగునీరు సరఫరా

**-పట్టించుకోని ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు -ఆందోళన లో గ్రామీణ ప్రాంతాల ప్రజలు**

**-పెసల బండ రక్షిత మంచి నీటి పథకాన్ని పరిశీలించిన సిపిఎం నాయకులు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలకల్ గ్రామానికి సమీపంలో ఉన్న పెసల బండ రక్షిత మంచి నీటి పథకం కింద 24గ్రామాలకు సరఫరా అవుతున్నా మంచినీటి ట్యాంకును మంగళవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈడిగ తిక్కన్న తోపాటు మరి కొంత మంది సభ్యులు కలిసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ తోపాటు ఫిల్టర్ బెడ్లను పరిశీలించిడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న మంగళ లవారం విలేక రులకు విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.పెద్దకడుబూరు మండలంలో 7గ్రామాలైన కల్లుకుంట. నౌలకల్. మేకడోనా. ముచ్చిగేరి. తారపురం. రంగాపురం. చిన్నకడబూరు వంటి గ్రామాలకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ద్వారా నీటిని శుద్ధి చేయకుండానే అక్క డున్న సిబ్బంది నేరుగా సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధేవిధంగా కల్లుకుంట గ్రామానికి పది రోజులకు ఒకసారి నీరు సరఫరా చేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అయన చెప్పారు. అధేవిధంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద కల్లుకుంట గ్రామానికి సరఫరా చేసే విద్యుత్ మోటర్ చెడిపోయిందని కరెంట్ మోటర్ కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబందిత కంట్రాక్టరుకు చెప్పడం జరిగిందన్నారు. ఫిల్టర్ నీరు సరఫరా చేయని పక్షంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు. ఎమ్మిగనూరు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు అయా గ్రామాల ప్రజలతోపెద్దఎత్తునఆందోళనకార్యక్రమాలుచేపడతామని హెచ్చరించారు.

## చేతి పంపు బోరుకు

# మరమ్మత్తులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీకాలనిలో6వ వార్డులో అంగన్వాడీ కేంద్రం దగ్గర చెడిపోయిన చేతి పంపు బోరు.. సార్... నన్ను పట్టించు కోరా...? అనే కథనం సూర్య దినపత్రిక లోవచ్చిన వార్తకు స్పందించిన గ్రామీణా నీటి సరఫరా విభాగం అధికారులుస్పందించి మంగళవా రం చేతి పంపు బోరుకుమర్మతులు చేపట్టి వినియోగం లోకి తీసుకుని రావడంతో ఆకాలని వాసులు ఆర్ డబ్ల్యా ఎస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినం

**-వాసవీ మాతకు కుంకుమార్చన, పంచామృతాభిషేకం**
**-భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సోదర సోదరీమణుల ర్యాలీ**

**గడివేముల మేజర్ న్యూస్:** మండలకేంద్రమైన గడివేములలోని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాఘశుద్ధ విదియ మంగళవారం నాడు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం నుంచి ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, ఆర్యవైశ్య యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై వాసవీమాత నినాదాలతో, భక్తిభావంతో, ఆర్యవైశ్య సోదరులు,సోదరీమణులు తమఐక్యతను చాటుతూ ర్యాలీగా బయలుదేరి అమ్మవారిశాలకు చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వసంతలక్ష్మి ముందుగా గణపతిపూజ చేసి తదుపరి అమ్మవారికి క్షీరాభిషేకం, శుద్ధోదక స్నానం, ఫలపంచామృతాభిషేకం చేసిన అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా పూలమాలలతో అలంకరించారు. వాసవీమా అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వాసవీమాతఆత్మార్పణ మహోత్సవ యాగం (యజ్ఞం) నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి.మధుసూదన్ గుప్తా, కమిటీ సభ్యులు ఈవూరి రాఘవేంద్ర, నరహరి మల్లికార్జున, రాచమడుగు రామ్ సాయి, ఈవూరి మహేష్ బాబు, చాటకొండ సుమన్, ఆర్ షణ్ముఖ సాయి, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధి - ఎంపిపి




**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండలాన్ని పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చేసినట్లు ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డిఅన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం పిపి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితే జిల్లా రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. కొలుముల పల్లె పంచాయతీ సర్పంచ్ చిన్న మద్దమ్మ మాట్లాడుతూ బేతంచెర్ల నుండి బలపాల పల్లె వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలిగిస్తుంటే గ్రామ టిడిపి నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన అడ్డుకుంటు న్నారని వాపోయారు. ఎంపిడిఓ ఫజుల్ రహిమాన్ మాట్లాడుతూ గ్రామాలలోఏవైనాసమస్యలు ఉంటే తమదృష్టికి చెప్పాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

**ఎంపిపి,మండల స్థాయి అధికారులకు సన్మానం :** మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసిలు పార్టీలకు అతీతంగా ఎం పిపిబుగ్గన నాగభూషణం రెడ్డిని ఎంపిడిఓ ఫజుల్ రహిమాన్, పశు సంవర్ధక శాఖ ఏ డి మాధవి,పి ఆర్. ఏఈ మహే ష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. రాజశేఖర్ రెడ్డి, ఏపీఓ విజయ రాణి,ఎం ఈ ఓ సోమశేకర్,లను ఘనంగా సన్మానించారు.

# కూరగాయల మార్కెట్‌లో అక్రమాలపై కమీషనర్ కొరడా

**– బకాయిల వసూలు, అక్రమ షెడ్లకు తాళం**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న కూరగాయల మార్కెట్‌లో మంగళవారం ఉదయం మున్సిపల్ కమీషనర్ శేషన్న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మార్కెట్ పరిధిలోని మున్సిపల్ షాపులు, గదులను కమీషనర్ స్వయంగా పరిశీలించి నిర్వహణ లోపాలపై అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ గదులు, షాపులకు సంబంధించి పాత బకాయిలు చెల్లించకుండా కొనసాగుతున్న వారిపై కమీషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు, బకాయిలను వెంటనే చెల్లించాలని ఆదేశాలు జారీచేశారు.


మార్కెట్‌లో పర్యటిస్తున్న మున్సిపల్ కమీషనర్

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక షాపుపై అనుమతి లేకుండా అక్రమంగా రేకుల షెడ్డు ఏర్పాటు చేసి వినియోగిస్తున్న విషయాన్ని గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న షాపుకు తాలం వేశారు. అక్రమ నిర్మాణాలపై సహించబోమని తెలిపారు. మార్కెట్‌లోని కొన్ని షాపులు తమ ముందు భాగంలోని ప్రదేశాలను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించి వాటిని తొలగించారు. మార్కెట్‌లో రోడ్డుపై ఎట్టి పరిస్థితుల్లో వ్యాపారాలు నిర్వహించవద్దని తెలిపారు. ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేలా పరిసరాలు పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన బాధ్యత మార్కెట్ కమిటిపై ఉందని కమీషనర్ తెలిపారు. ఈ తనిఖీలో మున్సిపల్ ఎంఈ గుర్రప్ప యాదవ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శబరీష్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ ఏకికృత సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** కుటుంబ ఏకికృత సర్వేను పారదర్శంగా నిర్వహించాలని అధికారులకు ఎంపీడీఓ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గొల్లలదొడ్డి గ్రామంలో పర్యటించిన ఎంపీడీఓ పిజీఆరచవతీతీచస్ దరఖాస్తుల పరిశీలన,కుటుంబ ఏకికృత సర్వేను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ రాణెమ్మ మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కరంమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అందుకే గ్రామ సచివాలయల అధికారులను నియమించారని, అందుకు బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ రాణెమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలింగమ్మ, పంచాయతీ సెక్రటరీ కృష్ణ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవ ఘన నివాళులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సమాజ శ్రేయస్సు, ధర్మరక్షణ కోసం ఆత్మార్పణ చేసిన త్యాగమూర్తి శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు అని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ కొనియాడారు. కన్యకా పరమేశ్వరీ అమ్మవారు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాసవి మాత పరమాత్మలో లీనమైన పవిత్రమైన రోజే ఆత్మార్పణ దినోత్సవం అన్నారు. ఆర్యవైశ్యులు ఈరోజున అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. భక్తుల రక్షణ కోసం అమ్మవారు కన్య రూపంలో కొలువై ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, సాయుధ బలగాల డిఎస్పీ శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, ఆర్ఎస్సైలు హర్షవర్ధన్ రెడ్డి, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్పీ

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**:– నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్**


కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, జాప్యాని కి ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ సూచించారు. మంగళవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజ నీరింగ్, అకౌంట్స్, అమినిటీస్ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు. వార్డుల వారిగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమ గ్రంగా సమీక్షించారు. నిధులు మంజూ రైన వెంటనే పనులు ప్రారంభించి, నిర్దేశిత గడువు లోపు పూర్తి చేసేలా అమినిటీస్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పనుల్లో అనవసర జాప్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి పనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పనులు దక్కించుకుని పనులు ప్రారంభించని గుత్తేదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, మంజూర్ బాష, డిఈఈలు, ఏఈలు, అకౌంట్స్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతిఒక్కరూ నిషేధించాలి :** నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి పౌరుడు స్వచ్చంధం గా నిషేధించాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం నగర పాలక కార్యాలయం నుండి ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీ వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు చైతన్యం కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌన్సిల్ హాల్‌లో నమస్తే కార్యక్రమంలో భాగంగా మురుగు నాళాలు, సెప్టిక్ ట్యాంకుల కార్మికులకు వ్యక్తిగత రక్షణ కిట్లను అందించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతిఒక్కరూ తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా. నాగ ప్రసాద్ బాబు, ఎస్ఈ విష్ణుమూర్తి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కోఆర్డినేషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్.జగన్‌కు శ్రీశైల మల్లన్న ప్రసాదం అందజేత

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి శ్రీశైలం మల్లన్న ప్రసాదాన్ని శ్రీశైలం మండల వైసీపీ సీనియర్ నాయకులు ఏరువా చలమా రెడ్డిఅందజేశారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శేష వస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి – ఎ.డి.ఎ


ఈ పంట నమోదు పరిశీలిస్తున్న ఎ.డి.ఎ ఎన్. సుధాకర్

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** ప్రతి రైతు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని కోవెలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. సుధాకర్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడులోని వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా రైతులు ఎవరైనా పంట నమోదు చేయించుకోకపోతే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని ఈ పంట నమోదు ఐడి ద్వారానే రైతులకు పథకాలను వర్తింపజేస్తారని అలాగే రైతులు ఏపీఏ ఐఎంఎస్ 2.0 యాప్‌ను తమ ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని ద్వార రైతులు మార్కెట్, వాతావరణ సమాచారం, నూతన బంగ్లాలు మొదలైన వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే ఈ పంట నమోదును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. సుధాకర్, మండల వ్యవసాయ అధికారిని వి. ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

**బనగానపల్లె ,మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యులఇలవేల్పైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు మంగళవారం బనగానపల్లెలో అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం ,మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఉత్సవవిగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి అమ్మవారికి ప్రాతఃకాల సమయంలోనే అభిషేకాలు అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి పెద్దసంఖ్యలో ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.





## ఆత్మార్పణ దినాన్ని వైభవంగా నిర్వహించిన ఆర్యవైశ్యులు



దర్శనమిచ్చిన వాసవీమాత

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు పట్టణంలోని ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన శ్రీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో మంగళవారము ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత ఆత్మార్పన దినోత్సవ కార్ర్యమాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువజాముననే ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య మహిళలు ఆలయానికి చేరుకొని 101 కళశ శంబులతో వాసవీమాతకు అభిషేకాలు, కుంకుమార్చనలు మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్వైశ్య మహిళలు వాసవీమాత కీర్తనను పాడారు. అనంతరం 9:30 నిముషాలకు మహా మంగళ హారతి నిర్వహించారు. ఆర్యవైశ్యులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని వాసవీమాతను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రైల్వే జనరల్ మేనేజర్‌తో పలు అంశాలపై ఎమ్మెల్యే చర్చ

**డోన్ రైల్వేస్టేషన్‌లో తనిఖీ నిర్వహించిన జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవత్సవ్**



**డోన్, మేజర్‌న్యూస్:** వార్షిక తనిఖీలలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవత్సవ్ గుంతకల్ డివిజన్ పరిధిలో బళ్ళారి నుంచి నంద్యాల వరకు రైల్వే విభాగానికి చెందిన ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా డోన్ రైల్వే స్టేషన్‌లోని స్టేషన్ భవనం, ప్లాట్‌ఫారంలు, లాబీ, రన్నింగ్ రూమ్‌లలో ఉన్న సదుపాయాలు, ప్రయాణికుల ఫిర్యాదులు, అలాగే స్టేషన్ పరిధిలో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను జనరల్ మేనేజర్ క్షుణ్ణంగా పరిశీలించారు. లోపాలు గుర్తించిన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి జనరల్ మేనేజర్‌తో సమావేశమై డోన్ రైల్వేస్టేషన్ వద్ద కొత్త బుగ్గ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, బేతంచెర్ల రోడ్డులో గోడ సమస్య, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. అలాగే ఈ తనిఖీలలో బీజేపి నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు తమ సమస్యలను వివరించి, అర్జీలను జనరల్ మేనేజర్‌కు అందజేశారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆత్మర్పణ వేడుకలు



పూజలందుకున్న వాసవి మాత

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆత్మర్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్‌నేషనల్ ప్రోగామ్ కో ఆర్డీనేటర్ బాదం నాగేంద్ర, జోన్ చైర్ పర్సన్ సంజీవరాయ్ ప్రసాద్, వెలుగోడు వాసవి క్లబ్ డి రాము, నాగరాజు, ఎన్ చంద్రశేఖర్, వెలుగోడు వనితా స్పూర్తి క్లబ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, అనురాధ, ట్రెజరర్ సునీత, వెలుగోడు కమిటి సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు దేవాస్థానం వారు నిర్వహించారు. వెలుగోడు వాసవి క్లబ్ వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి ధర్మం కోసం అమ్మవారు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ఇచ్చిన మాటప్రకారం ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటలను కూటమీ నిలబెట్టుకుందన్నారు. వాసవి మాత ఆత్వర్మణ దినోత్సవం అధికారికంగా గౌరవిస్తూ పశ్చిమగోదావరి జిల్లా నియోజకవర్గం పెనుగొండ మండలాన్ని వాసవి పెనుగొండగా మార్చి కూటమీ ప్రభుత్వం వైశ్య కమ్యూనిటిని గౌరవిస్తుందని వారు తెలిపారు. అనంతరం అమ్మవారికి రెండు క్లబ్ వారు పూజలు నిర్వహించారు.

### ఈ నెల 23 న ఎల్.కె.ఆర్ గ్లోబల్ స్కూల్‌లో అక్షరాభ్యాస మహోత్సవం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణం లోని పద్మావతి నగర్‌లో వెలసిన ఎల్.కె.ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఈ నెల 23 తేదీన అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ జే కళ్యాణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ కార్యక్రమంలో 2.5 ఏళ్లు నిండిన చిన్నారులకు ఉదయం 9గంటల నుంచి అక్షరాభ్యాసం చేయించనున్నారు. ప్లే క్లాస్ నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలు కోరే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు పాఠశాల కార్యాలయంలో లేదా 7036190444, 7036190555 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## నేతాజీ స్కూల్‌లోసామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**హొళగుంద,మేజర్‌న్యూస్:**

హొళగుందలోని ఉన్న నేతాజీ ఇంగ్లీష్ మీడియం ప్రవేట్ పాఠశాలలో పిల్లలకు ఈనెల 23వ తేది శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరఅభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పూజా కార్యక్రమాలతో అక్షరఅభ్యాస కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పిల్లలకు ఉచితంగా పలకాలను అందిస్తామని చెప్పారు. కార్యక్రమానికి హజరైయే పిల్లల తల్లిదండ్రులు పిల్లల ఆధార్ కార్డులను తీసుకుని రావాలన్నారు. ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్య బృందం కోరారు.

# రాజకీయం చేయొద్దు ..గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

**ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి**




**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామాలలో రాజకీయం చేయవద్దని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలనిఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి అధికారులను కోరారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి,ఉపమండలఅధ్యక్షులు నాసారి ప్రసాద్, దాదా పీర్ మరియు జడ్పీటీసీ లక్ష్మీదేవి వివిధ శాఖల అధికారులు సర్పంచులు , ఎంపీటీసీలు పాల్గొన్నారు. ముందుగా రెవెన్యూ శాఖ తరపున ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ మండలంలో రి-సర్వే ఆయన భూములకు కొత్త పాస్ పుస్తకాలు వచ్చాయని సంబంధిత పట్టాదారులు ఈ కేవైసీ చేయించుకుని పాస్ పుస్తకాలను తీసుకెళ్లాలని సూచించారు. రైతులందరూ రీ సర్వేకు సహకరించాలని ఎమ్మార్వోకోరారు.మిగులు భూములకు దస్తావేజు అన్ని సరిగా ఉంటే ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు.. వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న ,శనగ పంటలను ఎక్కువగా సాగు చేయడం జరిగిందన్నారు. యూరియా కొరత లేదని అలాగే డి.ఏ.పి అత్యధికంగా వాడిన జిల్లాగా నంద్యాల దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. రైతులందరూ యూరియా వాడే విధానాన్ని తగ్గించాలని యూరియా అధికమవడం వల్ల నష్టాలు అధికంగా ఉన్నాయని కావున అందరూ నానో యూరియా వాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. వైద్య ఆరోగ్య శాఖ తరపున అహోబిలం, ఎర్రగుంట్ల, డాక్టర్లు లిఖిత్ రెడ్డి, భవ్యలు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని క్లోరినేషన్ విధిగా నిర్వహించాలన్నారు. నార్మల్ డెలివరీల పట్ల స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్య, పశు సంవర్ధన శాఖ , పంచాయతీ రాజ్, ట్రాన్స్కో, ఉపాధి హామీ పథకం, ఆర్డబ్ల్యూఎస్, మహిళ శిశు సంక్షేమ శాఖ కుసంబంధించినఅధికారులు తమ శాఖల్లో జరిగే అభివృద్ధి గురించి వివరించారు. చివరగా ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయాలు చేయవద్దని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని అధికారులకు సూచించారు.. ప్రతి గ్రామంలో సర్పంచులు పనులు చేసి ఉన్నారని వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటికీ మంజూరి కాలేదని అధికారులు చొరవ చూపి బిల్లులు మంజూరి చేయించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు కూడా నాలుగు నెలలుగా జీతాలు రాలేదని వారి సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ కోరారు. పార్టీల తారతమ్య భేదాలు లేకుండా అధికారులు పనిచేయాలని గ్రామాల సమస్యలు పరిష్కరించాలని అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ శోభా వివేకవతి, ఏపీవో ప్రతాప్, ఎర్రగుంట్ల పిహెచ్సి తరపున నాగార్జున రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు పార్వతి, దస్తగిరమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీసీ నేతలపై హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులు

**-రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామార్తి మిన్నప్ప**



మాట్లాడుతున్న రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న సమయంలో వైసీపీ నేతలు మాత్రం రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని భంగం చేసి ప్రజల్లో భయభ్రాంతులు కలిగించేలా హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కామార్తి మిన్నప్ప తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ బీసీ నాయకుడు లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అద్దె కిరాతకుల ద్వారా హత్య చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వ హయాంలో బీసీలు రాజకీయంగా, సామాజికంగా ఎదుగుతున్నారని భయపడి, భవిష్యత్తులో వైసీపీకి రాజకీయంగా అడ్రస్ ఉండదనే అక్కసుతో ఈ విధమైన హత్యా రాజకీయాలకు వైసీపీ పాల్పడుతోందని ఆరోపించారు. జగన్ రెడ్డి సొంత జిల్లా ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను కిరాతకంగా హతమార్చారు, బీసీలకు అడుగడుగునా అవమానమే వైసీపీ పాలనలో జగన్ రెడ్డి అండతో బీసీలపై దమనసబ్బం హరి, పల్లా శ్రీనివాస్ భవనాలను కూల్చివేసిన ఘటనలుఇందుకు నిదర్శనమన్నారు.వైసీపీ నేతల హత్యా రాజకీయాలను చట్టపరంగా ఆధారాలతోసహా నిరూపించి, బాధ్యుల పై కఠినచర్యలు తీసుకొని తగిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## 40శాతం సబ్సీడీతో రైతులకు స్ప్రే పంపులు పంపిణీ

**శ్రీగిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్**



పెట్రోల్ స్ప్రే పంపులను రైతులకు అందిస్తున్న ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** గ్రామ స్వరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు ఆదేశాల మేరకు శ్రీగిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్ మంగళవారం శ్రీగిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 40శాతం సబ్సిడితో రైతులకు స్ప్రే పంపులు పంపిణీ శ్రీగిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ప్రే పెట్రోల్ పంపులు మార్కెట్‌లో రూ.12వేలు ధర ఉండగా, వాటిని రైతులకు 40శాతం సబ్సిడితో రూ.7వేలకు మండలంలోని సిద్దనగట్టు, సర్పరాజపురం రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, సర్పరాజపురం కృష్ణ, బింగిదొడ్డి వెంకటేష్, గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

## పన్నులే ప్రగతికి పునాది

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :**

ప్రజలు చెల్లించే పన్నులే ప్రగతికి పునాది అని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. మంగళవారం అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, కొత్త బస్టాండ్, బి క్యాంపు, తదితర ప్రాంతాల్లో మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఉప కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడబూరు పోలీసు స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు పోలీసు స్టేషన్‌ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అలాగే పోలీస్? స్టేషన్?లో నమోదైన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న పలు కేసులు వాటి స్థితిగతులు,నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించడంజరిగింది. అధేవిధంగా రోడ్డు ప్రమాదాలపై నివారణ చర్యల గురించి ఆరా తీశారు. ఎక్కువగా విజిబుల్? పోలీసింగ్? చేయాలని, నేర నియంత్రణకు ప్రత్యేక మైన చర్యలు చేపట్టాలన్నారు. అలాగునే బాధితులు పోలీసు స్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాలపై, నూతన చట్టాల పై ప్రజలకు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలి న్నారు. ఈయన వెంట ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కోసిగి సర్కిల్ సిఐ మంజునాథ్ పెద్ద కడబూరు ఎస్సై నిరంజన్ కుమార్ రెడ్డి. పోలీసు సిబ్బంది ఉన్నారు.

సూర్య
బుధవారం | 21 జనవరి 2026

# నితిన్ నబీన్‌సిన్హాకు వెల్లువెత్తిన అభినందనలు


కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** బీజేపి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్‌నబీన్‌సిన్హాకు బీజేపి రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు కొత ్తకాపు హేమసుందర్‌రెడ్డి మంగళ వారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లిలోని బీజేపి ప్రధాన కార్యాలయంలో జేపి.నడ్డా నుంచి బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్‌సిన్హా, ప్రధాని మోది, అమిత్‌షా, జేపీ.నడ్డా, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపి ఎంపిల సమక్షంలో నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారని డోన్ బీజేపి నాయకులు పేర్కొన్నారు. 45 సంవత్సరాల వయస్సులో బీజేపి జాతీయ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన అతిపిన్న వ్యక్తిగా నితిన్‌నబీన్ రికార్డు సృష్టించారన్నారు. భారత ప్రధాని కూడా నేను బీజేపి కార్యకర్తను నా బాస్ నితిన్ నబీన్ అన్నారు. ఇంతటి మహోన్నతమైన పార్టీ బీజేపి పార్టీ అని, ప్రపంచంలో ఏ పార్టీకి లేని సభ్యత్వం, ఆదరణ కలిగిన పార్టీ బీజేపి పార్టీ ఒక్కటేనని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి అన్నారు.

# ప్రజలకు అండగా నిలువాలి


మహిళా పోలీసులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నాగార్జున

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలువాలని ఎస్సై నాగార్జున సూచించారు. మంగళవారం ప్యాపిలిలో మహిళా సమస్యలు, చైల్డ్ మ్యారేజెస్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై ఎస్సై మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జిఎంఎస్‌కెలతో ఎస్సై నాగార్జున మాట్లాడారు. గ్రామాల్లో మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కార చర్యలు సూచించాలన్నారు. అదేవిధంగా చైల్డ్ మ్యారేజ్, క్రైమ్ ఏగెయినెస్ట్ ఉమెన్, సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు భద్రత, న్యాయం, సహాయ మార్గాలు అందించేలా గ్రామస్థాయిలో సైన్స్ చేసిన చర్యలపై సూచనలు చేశారు. భద్రత చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

# ఉపాధి పనుల తనిఖీ


కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఉయ్యాలవాడ, రూపనగుడి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ ఉమా మహశ్వర్ రావు, ఏపీఓ హరికృష్ణలు మంగ ళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్లు తనిఖీ చేసి పనులను పరిశీలించారు. కుందూ నది వద్ద జరుగుతున్న డగ్ ఔట్ పాం డ్స్ నిర్మాణాన్ని పరిశీలించారు. రూ. 13. 84 లక్షల అంచనా వ్యయంతో చేస్తున్న పనులను తనిఖీ చేసి కూలీలకు పలు సూచనలు ఇచ్చారు. వారి రోజువారి కూలీల నగదు సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారితో చర్చించారు.

# చెరువుల సంరక్షణతో భూగర్భజలాలు పెంపు

◆ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి


అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మె ల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి


**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** చెరువులను సంరక్షించుకోవడంతో భూగర్భజలాలు పెరుగుతాయని, దీంతో త్రాగునీటికి, సాగునీటికి కొరత ఉండదని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊటకొండ గ్రామ చెరువును ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం చెరువు ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, మరమ్మతుల అవసరం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. గ్రామ రైతులు, స్థానిక ప్రజలకు సాగునీటి అవసరాలు నిరంతరం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువుల సంరక్షణ ద్వారా భూగర్భ జలాల పెంపు, వ్యవసాయభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ప్యాపిలి మండల టిడిపి కన్వీనర్ మెట్టుపల్లె సుదర్శన్, హుస్సేనాపురం సింగిల్ విండో అధ్యక్షులు సీమ సుధాకర్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# డోన్‌లో వందే భారత్‌ను నిలుపుదల చేయాలి


రైల్వే జనరల్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలును నిలుపుదల చేసి, డోన్ ప్రయాణికులకు సులభతర ప్రయాణ సౌకర్యం కల్పించాలని నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు గార్లపాటి మద్దులేటిస్వామి కోరారు. మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నంద్యాల జిల్లా, డోన్ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం గార్లపాటి మద్దులేటిస్వామి మాట్లాడుతూ డోన్ రైల్వేస్టేషన్ నందు వందేభారత్ రైల్‌ను నిలపాలని, డోన్‌లో లిఫ్ట్, ర్యాంపు, ఎస్కలేటర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. దొరపల్లి దగ్గర సర్వీస్ రోడ్డుకు అనుమతి ఇస్తూ డోన్ పట్టణంలో, దొరపల్లి బ్రిడ్జి సమీపంలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. మల్కాపురం రైల్వేస్టేషన్ దగ్గర ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. డోన్ రైల్వేస్టేషన్ వెలుపల నాసిరకం తారు రోడ్డును క్వాలిటీ కంట్రోల్ ఆఫిసర్‌తో విచారించి తగుచర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నంద్యాల, డోన్ రైల్వేస్టేషన్‌లలో రిటైరింగ్ డార్మెటరీ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాక్షులు న్యాయవాది ఉన్నిగొర్ల జనార్ధన్, డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డె రాజశేఖర్, నాయకులు సుమన్, మోహన్, నవీన్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం


వాసవీమాతను దర్శించుకుంటున్న ఆర్యవైశ్య మహిళలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకము, సర్వ దేవతలకు అభిషేకం ఘనంగా నిర్వహించినట్లు పట్టణఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శ్రీవాసవీమాతకు పల్లకిసేవ, మంగళ హరతులు, తీర్థప్రసాద వినియోగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# లక్ష్మీనరసింహకు డాక్టరేట్


డాక్టరేట్ పట్టా అందుకుంటున్న లక్ష్మీనరసింహ

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** నిరుపేద కుటుంబంలో పుట్టి అరుదైన గౌరవం సాధించిన పేదింటి బిడ్డ శిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన సుంచు లక్ష్మీనరసింహ డాక్టరేట్ పట్టా పొందాడు. తండ్రి వృత్తిరీత్యా సుంచు నరసింహ టైలర్‌గా జీవనం కొనసాగిస్తూ తన కొడుకును గొప్ప చదువులు చదివించాలనే ధృడ సంకల్పంతో లక్ష్మీనరసింహ ఫిజియో థెరపీలో గ్రాడ్యుయేట్ పూర్తి చేయించాడు. ఫిజియో థెరపీలో ప్రతిభ కనబరిచి లక్ష్మీన రసింహ కడప పట్టణంలోని రిమ్స్ ఆ సుపత్రి ద్వారా డాక్టరేట్ పట్టా అందు కున్నాడు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహ ను పలువురు అభినందించారు. కార్పోరేట్ కళాశాలల చదువులు, కోచింగ్‌లు లేకుండానే ఫిజియో థెరపీలో డాక్టరేట్ పొందడం అభినందించదగ్గ విషయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ ప్రజలు లక్ష్మీనరసింహను అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కెఈ

పత్తికొండ, మేజర్‌న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే చేతులమీదుగా 38 మంది లబ్ధిదారులకు 25లక్షల 50వేలు రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవాళ్లు అనారోగ్యంతో వైద్యం చేసుకున్న వారు ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అందించే పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. పేదల పక్షాన కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 2026 నూతన సంవత్సర క్యా లెండర్‌ను మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యుగంధర్, ఇంచార్జి తహసీల్దార్ గురుస్వామిరెడ్డి, ఎంపిడిఓ సుహాసినీ, ఎస్సై నరేష్‌ల చేతుల మీదుగా కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజయమ్మ, మండల కార్యదర్శి నాగరాజు, సిఐటియు, ఏపిడికేఎస్, ఎస్టీకేయస్ మండల కార్యదర్శులు మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, పి.సుంకన్న, నడిపెన్న, ఎర్రవల్లి, కిట్టు, సోములు, రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో టీడీపీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి


సుంకలమ్మ దేవికి పూజలు చేస్తున్న భక్తులు

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బేవినహళ్ గ్రామంలో కొలువు దీరిన సుంకలమ్మ దేవి దేవర అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం అమ్మవారి దేవర పురస్కరించుకొని ముఖ్య అతిధిగా ఆలూరు టీడీపీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆమె పూజలు చేశారు. అనంతరం దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న భక్తజనం కుంభోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్, చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, సీనియర్ నాయకులు సుధాకర్, సర్పంచ్ జయశ్రీ, బసవరాజు, హాలహర్వి మండల క్లస్టర్ ఇంచార్జీ పాల్‌రెడ్డి, ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ మారుతి, టీడీపీ నాయకులు లింగమల్లప్ప, ఉమాకాంత్ స్వామి, జెట్టిస్వామి, నాగరాజు, కార్యకర్తలు, బేవినహళ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు ఉచితంగా ఆహారం పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో గోల్ల రాజేష్ ఆదేశాలతో రైల్వే స్టేషన్ సమీపంలో పేద నిరాశ్రయులకు ఉచితంగా ఆహారం పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. నంద్యాల సీనియర్ రిపోర్టర్ నూర్ బాషా ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. పుల్కాలు, జొన్నరొట్టెలు, కలర్ రైస్, పప్పు, కర్రీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా నూర్ బాషా మాట్లాడుతూ గోల్ల రాజేష్ ఆధ్వర్యంలో గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మూడున్నర నెలలుగా నంద్యాల నియోజకవర్గంలో పేదల కోసం విస్తృత సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చాంద్‌బాషా, కలాం, మన్సూర్, మహమ్మద్ పాల్గొన్నారు.

## ఐడియాథాన్‌కు ఎంపికైన మెడికల్ కాలేజీ విద్యార్థులు

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** నగరం లోని మెడికల్ కాలేజీకి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి నోబెల్ రీసెర్చ్ స్ప్రింట్ 2025ఐడియాథాన్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ విద్యార్థులను అభినందించారు. మంగళవారం ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. మెడికల్ కాలేజీ నుండి రెండు బృందాలు ఈ పోటీల్లో ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ బృందాల్లో ఎంబిబిఎస్ రెండో సంవత్సరం విద్యార్థులు కె నేహా, సాయి వెంకట్ రమణ, ముని సాకేత్, అఫ్జామ్ ఇక్బాల్‌లు ఉన్నారన్నారు. వీరి వినూత్న ఆలోచనలు, పరిశోధనపై ఆసక్తి, ఆరోగ్య రంగంలోని సమస్యలకు కొత్త పరిష్కారాలు సూచించిన విధానం జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుందన్నారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అధ్యాపకుల కృషిని కూడా ఆమె ప్రశంసించారు. ఇందులో డిపార్ట్‌మెంట్ హెడ్ డా. రేణుకా దేవి, ప్రొఫెసర్ డా. నాగజ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. విజయలక్ష్మి, డా. కుసుమ బాయి, బ్యాచ్ ఇంచార్జ్ డా. చక్రపాణిలు వున్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ

## పిజి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ కళాశాలలో జరుగుతున్న పిజి మూడవ సెమిస్టర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య వి వెంకట బసవరావు సూచించారు. వర్సిటీలో ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభమైన మూడవ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 490మందికి గాను 474మంది హాజరయ్యారన్నారు. ఆయనతో పాటు వర్సిటీ రిజిస్ట్రార్ డా.బి విజయ కుమార్ నాయుడు, వర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య విశ్వనాథ్ రెడ్డి తదితరులు వున్నారు.


పరీక్షల తీరును పరిశీలిస్తున్న వైస్ చాన్స్‌లర్

## కెసి కెనాల్‌లో వృద్ధురాలి మృతదేహం లభ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం చాబోలు గ్రామ పరిధిలోని కెసి కెనాల్‌లో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెంది ఉండటం కలకలం రేపింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. వృద్ధురాలి శరీరంపై నలుగు, ఎరుపు రంగుల పూల డిజైన్ నైటీ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి వివరాలు తెలియదని తెలిపారు. వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. 9121101092, 9985865553 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఫరూక్

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నిర్వహించారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి ఫరూక్

## చెత్త నుంచి సంపద సృష్టిపై శిక్షణ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీలలో చెత్త నుంచి సంపద సృష్టించేందుకు మూడు రోజుల పాటు డిప్యూటి ఎంపీడీఓలకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోవెలకుంట్ల డిప్యూటి ఎంపీడీఓ ప్రకాష్ నాయుడు తెలిపారు. కోవెలకుంట్లలోని సంపద సృష్టి కేంద్రం వద్ద నంద్యాల జిల్లాలోని 8 మండలాలు కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, బనగానపల్లె, బేతంచెర్ల, డోన్, రుద్రవరం మండలాల నుంచి డిప్యూటి ఎంపీడీఓలు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో చెత్తను సేకరించి వాటి నుంచి సంపద సృష్టించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లోని వివిధ కాలనీలు సందర్శించి ప్రజల్లో తడి, పొడి చెత్త, వర్మీకంపోస్టు తయారు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో మెలకువలు తెలుసుకుని ఆయా మండలాల్లోని గ్రామాల్లో పంచాయతీలకు ఆయాదాలు పెంచేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో 8 మండలాల డిప్యూటి ఎంపీడీఓలు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

### డాక్టర్లు ప్రజలకు వైద్య సేవలు

# సమర్థవంతంగా అందించాలి

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** వైద్యులు మరింత సమర్థవంతంగా సేవలను అందించాలని సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో ధనవంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని విభాగాల హెచ్ఓడిలతో సమీక్ష సమావేశం నిర్వహించి విభాగాల పనితీరు, పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హాస్పిటల్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అమలు చేయాలని హెచ్ఓడిలను ఆదేశించారు. ఓపి, ఐపి, డిశ్చార్జ్, ఫార్మసీ వంటి విభాగాల డేటా ఎంట్రీ ప్రాసెస్‌ను పరిశీలించి మానిటరింగ్ చేయాలన్నారు. ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ సర్‌ప్రైజ్ విజిట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేనివారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని విభాగాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ సిబ్బంది క్రమం తప్పకుండా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. నాగేశ్వర రావు, డా. లక్ష్మీభాయి, అడ్మినిస్ట్రేటర్ సింధూ సుబ్రమణ్యం, సిఎస్ఆర్ఎంఒ డా. పద్మజ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు

## అంతా అయోమయం!

- ఏపీఓకు తెలయదట?
- ఫీల్డ్ అసిస్టెంట్లు ఫోన్ ఎత్తరు?
- ఎంపీడీఓ పట్టించుకోరూ....
- సంక్షేమ పథకాలపై సిబ్బంది తీరిది
- ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలు

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్**

శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న కొందరు సిబ్బంది, అధికారులు తీరుపై రైతులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల తీరు అయోమయంగా ఉందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఏ విషయానికి ఫోన్ చేసినా స్పందన లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోకులం షెడ్డుల గురించి ఎన్నిసార్లు ఏపీఓ దృష్టికి తీసుకెళ్లినా తనకు తెలీదని సమాధానం ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఫీల్డ్ అసిస్టెంట్లు ఫోన్ కూడా ఎత్తడం లేదంటున్నారు మండల ప్రజలు. ఒకవేల ఎత్తినా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు మండల ప్రజలు. ఈ విషయాలన్నీ ఏపీఓకు తెలిసినా అంటి అంటనట్లు సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంతో రైతులు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేప్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## పాడి రైతు సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

**అవుకుమేజర్,న్యూస్:** పాడి రైతు అభివృద్ధే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని అవుకు మండల తెలుగు దేశం అధ్యక్షుడు ఐ.వి ఉగ్రసేనా రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం అవుకు మండలం రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్యాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిపశువులకు బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రైతు ఒక్కొక్క పశువుకు 2078 రూపాయల వంతున భీమా ప్రీమిం చెల్లించినట్లయితే మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించే కార్యక్రమాన్ని ఇటీవలే ప్రారంభించిందని, రైతులందరూ లబ్దిపొందాలని కోరారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నివారణకై డీవార్మింగ్ కార్యక్రమాన్ని పశువైద్యులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పశువుల షెడ్లను గోకులం పేరుతో నిర్మించుకోవడానికి 90శాతం సబ్సీడీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అవుకు మండల పశువైద్యాధికారి భారతిదేవి, పశువైద్య సిబ్బంది, రైతులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పశువైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలి

**డోన్, మేజర్‌న్యూస్:** రైల్వే అండర్ పాస్ మంజూరైనప్పటికీ నిర్మాణం పనులను ఇంతవరకు ప్రారంభిక పోవడంతో పట్టణంలోని ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైల్వే డివిజనల్ మేనేజర్‌కు వైసీపీ నాయకులు విన్నవించారు. డోన్ రైల్వేస్టేషన్‌ను మంగళవారం రైల్వే డివిజనల్ మేనేజర్ సందర్శించిన సందర్భంగా డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుస్సేన్, మండల వైయస్‌ఆర్‌సిపి అధ్యక్షులు సోమేష్‌యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు 2025 ఆగష్టులో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రైల్వే డివిజనల్ మేనేజర్‌కు సదరు విషయాన్ని విన్నవించామని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్‌సిపి నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.


రైల్వే డివిజనల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తున్న వైసీపీ నాయకులు

## వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కొలనుభారతి క్షేత్రంలో ఈ నెల 23న జరిగే వసంత పంచమి వేడుకలలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశించారు. మంగళవారం కొలనుభారతి క్షేత్రంలోని సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వసంత పంచమి వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్‌ల ఏర్పాట్లను, ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ మొదటిసారిగా శ్రీశైలం క్షేత్రం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నందున భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ క్షేత్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. క్షేత్రంలో త్రాగునీటి వసతిని, భక్తులకు అన్నదానం నిర్వహించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ముసలిమడుగు, ఎర్ర మటం గ్రామాల్లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ నారపు రెడ్డి, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, పలుచాని మహేశ్వర్ రెడ్డి, దేవస్థానం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

సూర్య

బుధవారం | 21 జనవరి 2026

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనేది పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పోలీస్,



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్

విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వాటిని వాడితే వచ్చే అనర్థాలను ఎక్సైజ్, సెబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లల్లో విద్యార్థులను గమనిస్తుండాలన్నారు. పాములపాడు మండలంలో బెల్ట్ షాపులు అధికంగా ఉన్నాయని వీటిని పూర్తిగా నివారించాలన్నారు. నాటుసారా తయారు చేస్తున్న చెంచుతాండాలు, మారుమూల గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి నాటుసారా తయారీ నుంచి వారిని పూర్తిగా విముక్తి కల్పించాలన్నారు. ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ నిషేధిత గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై దాడులు నిర్వహించి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసమావేశంలో ఎక్సైజ్, పోలీస్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, డీఈఓ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుతోనే రైతులకు అధిక ఆదాయం


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని రైతులు నిరంతరం ఆదాయం పొందేలా ఉద్యాన పంటల సాగువైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి వ్యవసాయ, ఉద్యానవన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రాయలసీమ రైతులు ఉద్యాన పంటలు వేసేందుకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ఇస్తోందని, దీనిని రైతులు అందిపుచ్చుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా 25 శాతం ఉల్లి సాగు చేసే రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించాలని, ఉల్లి విత్తనాల విషయంలో డిబ్లర్ పద్ధతిని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో 5వేల హెక్టార్లలో బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ద్వారా ఉద్యాన పంటల సాగు జరగాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. మామిడి, డ్రాగన్ ఫ్రూట్, ఆవకాడో, జామ, సపోట వంటి పండ్ల తోటలతో పాటు మల్లె, బంతి, గులాబి వంటి పూల సాగుపై దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు మల్బరీ తోటల ద్వారా పట్టు పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తి, కోడిగుడ్లు, పశుసంపద గణనీయంగా పెరగాలని, ఆర్‌ఎస్కే సిబ్బంది నిర్దేశిత గడువులోగా ఈ క్రాప్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, ఉద్యానవన అధికారి మదన్‌మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

# ఊరెళ్లుతున్నాం అంటూ వెళ్లి..శవాలుగా వచ్చారా..!!

★శోకసంద్రంలో బనవాసి
★తల్లి, కూతుళ్ల నేత్రాలు దానం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఊరు వెలుతున్నాం అని చెప్పిన వారు 24 గంటలు గడవకముందే శవాలుగా గ్రామంలోకి వాస్తున్నారా అంటూ గ్రామంలోని మహిళలు కన్నీరు మున్నీరు అయ్యారు. సోమవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు బసిరెడ్డి కుటుంబం హైదరాబాద్ వెళ్లా జాతీయరహదారి 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లి, కూతరు మృతదేహాలను చూసిన గ్రామం శోకసంద్రంగా మారింది.. మంగళవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలలో శవపరీక్షల అనంతరం తల్లి కూతుళ్ల నేత్రాలను హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ నేత్రవైద్యశాలకు నేత్రాలను దానం చేశారు. తమ లోకాన్ని విడిచి వెళ్లినా తమ నేత్రాలతో ఈ విశ్వం చూడాలనే అకాంక్షతో నేత్రదానం చెయ్యాలనే భార్య చివరి కోరిక తీర్చడం జరిగిందని బసిరెడ్డి చెప్పుకొచ్చారు. అనంతరం వారు స్వగ్రామం ఎమ్మిగనూరు మండలంలోని బనవాసికి రాద, లక్ష్మీదుర్గ మృత దేహాలు చేరుకున్నాయి.. విషయం తెలుసుకున్న బంధువులు, గ్రామస్తులు , రాజకీయ ప్రముఖులు గ్రామంలోకి ముందుగానే చేరుకున్నారు. రెండు మృతదేహాలు గ్రామంలోకి చేరుకోగానే మహిళలు ఆర్తానాదాలు అక్కడ అందరిని కన్నీరు పెట్టించాయి. వైకాపా యువజన నాయకులు బసిరెడ్డిని కలిసిన పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ్, ఎర్రకోట రాజీవ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర రైతు


శోకసంద్రమంలో మునిగిన బనవాసి

విభాగం ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠప్ప, వై రుద్రగౌడు, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు కెఆర్ మురారిరెడ్డి, కెఆర్ రాంకోటిరెడ్డి, దోని మున్సిపల్ కమీషనర్ కృష్ణ, ఎమ్మిగనూరు కమీషనర్ గంగిరెడ్డి మున్సిపల్ చైర్మన్ కెఎస్ రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ లు మైనోధైర్యంగా ఉండాలని తమ కుటుంబానికి అండగా ఉంటామంటూ బరోసానిచ్చారు.

# మలేరియ యూనిట్లను రాష్ట్ర కన్సల్టెంట్ అధికారి తనిఖీ

**– డెంగ్యూ నివారణకు తీసుకున్న చర్యలు సంతప్తి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఆత్మకూరు, నందికొట్కూరుల లోని మలేరియా యూనిట్ కార్యాలయాలను రాష్ట్ర కన్సల్టెంట్ అధికారి ఎస్ రామచంద్రుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం ఆత్మకూరు, నందికొట్కూరులోని మలేరియా కేంద్రాలలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ వ్యాధులనివారణకు అవసరమైన సామాగ్రిని, నిల్వ ఉంచిన మందులను , అందుకు సంబంధించిన రికార్డులను రాష్ట్ర కన్సల్టెంట్ అధికారి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు, నందికొట్కూరు మలేరియా యూనిట్ పరిధిలో నమోదైన మలేరియా, డెంగ్యూ కేసుల నమోదు వాటికి తీసుకున్న నివారణ చర్యలను తనిఖీ చేసి సంతృప్తికరంగా ఉందని, వైద్య సిబ్బంది అందించిన సేవలు అభినందనీయమన్నారు. దోమల భారిన పడకుండా ఉండేందుకు ప్రజలకు తగు సూచనలు , సలహాలు ఇవ్వాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తించే వ్యాధుల గురించి ప్రజలకు వివరిస్తు తప్పనిసరిగా దోమతెరలు వాడేలా చూడాలన్నారు. ప్రధానంగా గ్రామీణ , అటవీ సమీప ప్రాంతాల్లోని గ్రామాల్లో దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని అన్నారు. దోమల వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా, తొట్టిలలో ఎక్కువ నీటి నిల్వ ఉంచకూడదనే విషయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. దోమల వల్ల వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలకు నివారణ చర్యలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు, సహాయక మలేరియా అధికారి సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారులు కృష్ణారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాక్షన్ గ్రామాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు

**-కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్ -గోనెగండ్ల స్టేషన్ను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాలపై పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్, డీఎస్పీ భార్గవి గోనెగండ్ల పోలీస్‌స్టేషన్ ను సందర్శించారు. రికార్డును ఎస్పీ పరిశీలించారు. స్టేషన్లో జనవరిలో ఎన్ని కేసులు రిజిష్టర్ అయ్యాయి. వాటి పురోగతి గురించి, మండలంలోని గ్రామాల పరిస్థితిని సీఐ చంద్రబాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ గ్రామాలలో పర్యటించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారికి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఆదుపు తప్పిన నేరగాళ్లను జిల్లా బహిష్కరణ చేసేందుకు సిద్ధమని ఆయన తెలిపారు. ఫ్యాక్షన్ గొడవలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను పోలీసులు విజిట్ చేసి ఆ గ్రామ పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి కావున ప్రమాదాలు జరగకుండా చూస కోవాలన్నారు. ప్రతి రోజు గ్రామాలలో పర్యటించి సైబర్ నేరగాళ్ల బారిన ప్రజలు పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మఠం హుండీ ఆదాయం రూ.3.5కోట్లు

**బంగారం 32గ్రాములు వెండి 1278గ్రాములు**

**మంత్రాలయం, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్య క్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయం మంగళవారం లెక్కించినట్లు మఠం మేనేజర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 22 రోజులకుగాను శ్రీ మఠం హుండీ ఆదాయం నగదు రూ.3,53,54,465లు, 32గ్రాముల బంగారం, వెండి 1278 గ్రాముల వెండి ఆదాయం వచ్చినట్లు తెలిపారు.



## ఘనంగా కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవ మహోత్సవం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను కన్నులపండుగగా నిర్వహించారు.


సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న భక్తులు

ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. 6:30 గంటలకు హోమం ప్రారంభమై 10 గంటలకు పూర్ణాహుతి జరిగింది. అనంతరం సామూహిక ఉచిత కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూనెపల్లె ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఆత్మకూరు సుదర్శన్ శెట్టి, సెక్రటరీ కాల్వ విజయకుమార్, కార్యదర్శి కోలా వరప్రసాద్, యువజన సంఘం ప్రెసిడెంట్ మారం నాగరాజు, సెక్రటరీ రజినీకాంత్, మహిళా మండలి ప్రెసిడెంట్ కళావతి, రాజేశ్వరీ, నంద్యాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి వాసు, అద్దగాళ్ల మధుసుధన్ రావు, బైసాని రామశేషు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవిదేవి అహింసా మార్గాన్ని ప్రపంచానికి చూపించిందని అన్నారు. ప్రపంచ తొలి సత్యాగ్రహిగా నిలిచారని అన్నారు. ఆర్యవైశ్యులకు గుర్తింపు లభించి 2506 సంవత్సరాలు పూర్తి అయ్యాయని అన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కొలతబృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఒక వరం – ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్‌న్యూస్ :** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే పార్థసారధి పేర్కొన్నా. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి చేతులమీదుగా 55మంది లబ్ధిదారులకు 22,59,030 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదోని నియోజకవర్గం ప్రజలపై వారి ఆరోగ్య పట్ల ప్రేమను చూపుతున్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆదోని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పేదల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో నియోజకవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎప్పుడు అప్లికేషన్లు పెట్టిన వెంటనే శాంక్షన్ చేసి పేద ప్రజలకు ఆర్థిస్తున్నందుకు ఆదోని నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడు ముఖ్యమంత్రి ఆశీర్వాదించాలన్నారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఎమ్మెల్యే తెలియజేశారు.